# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్‌తో భరోసా
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



చిలిపిచెడ్: చండూరులో బీరప్ప కామరతి కల్యాణంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఏప్రిల్ 7: పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. నర్సాపూర్‌కు చెందిన ఎండీ.జాబున్నిసా అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకుని సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నది. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో రూ.15 వేలు మంజూరైంది. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయిచుకుని ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ కొండంత అండగా నిలుస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సత్యంగౌడ్, నాయకులు షేక్ హుస్సేన్, రాకేశ్ గౌడ్, హైమద్ సలీం, ఇర్ఫాన్, సమీర్, సాకేత్ పాల్గొన్నారు.

### చిన్నారి పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే

కొల్చారం, ఏప్రిల్ 7: బీఆర్‌ఎస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్‌రావు సోదరుడి కుమార్తె సాన్విక మొదటి పుట్టిన రోజు వేడుకలు ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

### రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలి

కొల్చారం, ఏప్రిల్ 7: ఎనగండ్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ మూడో వార్షికోత్సవానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఎల్లమ్మ కల్యాణంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ మంజులా కాశీనాథ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా పాల్గొన్నారు.

### బీరప్ప జాతరలో నర్సాపూర్ ఎమ్మెల్యే

చిలిపిచెడ్, ఏప్రిల్ 7: మండలంలోని చండూర్‌లో గొల్లకురుమలు బీరప్ప జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు గడ్డం నరేందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజ్‌కుమార్, నాయకులు దుర్గారెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌కుమార్, గొల్లకుర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




కొల్చారం: చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే

### అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

శివ్వంపేట/గుమ్మడిదల, ఏప్రిల్ 7: శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ ఆంజనేయశర్మ తల్లి సరస్వతమ్మ (103) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం గుమ్మడిదల మండలం కొత్తపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ నాయకులతో కలసి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆంజనేయ శర్మను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, నాయకులు శ్రీశైలంయాదవ్, రాంచందర్, రాజేందర్‌నాయక్, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, నర్సారెడ్డి, వీరస్వామి, రవినాయక్ తదితరులు ఉన్నారు.

# మెదక్‌లో ఇంటర్ మూల్యాంకన కేంద్రం ఏర్పాటు



కొల్చారం: లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు



మెదక్‌లో ఇంటర్ మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. మూల్యాంకన కేంద్రంలో మౌలిక వసతుల గురించి సెంటర్ ఇన్‌చార్జి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో, బాలుర జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ముగిసిందన్నారు. ఈ సెంటర్‌లో రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తున్నదన్నారు. సుమారు 690 మంది అధ్యాపకులు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొని దాదాపు లక్షా 87 వేల జవాబు పత్రాలు మూల్యాంకనం చేశారని, ఒక్కో అధ్యాపకుడు రోజుకు 30 జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని వివరించారు. సోమవారం ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన సబ్జెక్టుతో మూల్యాంకన ప్రక్రియ ముగిసిందని రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తుందన్నారు. త్వరలో ఫలితాలు విడుదల చేసేందుకు బోర్డు సన్నాహాలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, కోడింగ్ ఆఫీసర్ శేషాచారి, అసిస్టెంట్ కోడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్

రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాసంపై అదనపు కలెక్టర్ నగేశ్ కలిసి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రక్రియలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. ప్రతి అర్హుడు తప్పకుండా దరఖాస్తు చేసుకునేలా చూడాలని తెలిపారు.

- రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

### సపాయి కార్మికుడి ఇంట్లో కలెక్టర్ భోజనం

కొల్చారం, ఏప్రిల్ 7: సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మండలంలోని రాంపూర్‌లో కలెక్టర్ సోమవారం పర్యటించారు. గ్రామానికి చెందిన సపాయి కార్మికుడు దుర్గాదాసు ఇంట్లో అధికారులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. దుర్గాదాసు కుటుంబీకులతో మాట్లాడుతూ వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి సన్నబియ్యం ప్రయోజనాలపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 520 రేషన్ షాపుల్లో ఏడు లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ అమలవుతుందన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ గఫర్‌మియా, ఎంపీడీవో రఫీకున్నిసా, ఎంపీవో కృష్ణవేణి ఉన్నారు.

# భూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

మెదక్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి హామీ, రోడ్లు, స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అజ్జమర్రి మల్లేశం మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజా సమస్యలపై నెల రోజులుగా సీపీఎం కార్యకర్తలు ప్రజల దగ్గరకు వెళ్లి సర్వే చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మౌలానా సాగర్ నుంచి సింగూర్ ప్రాజెక్టు వరకు నిర్మించే ప్రధాన కాల్వ పనులు నిలిచిపోయాయన్నారు. సగం తవ్వి వదిలేయడంతో అనుకుని ఉన్న గ్రామాల రవాణా సౌకర్యం దెబ్బతింటున్నదన్నారు. రామాయంపేట, నిజాంపేట, నార్సింగి, చేగుంట మండలాల పరిధిలో కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మనోహరాబాద్, శివ్వంపేట, నర్సాపూర్ మండలాల్లో కాళేశ్వరం కాల్వల నిర్మాణం చేపట్టాలన్నారు. టేక్మాల్, పాపన్నపేట, అల్లాదుర్గం మండలాలకు సాగునీరు అందించే గుండువాగుకు సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా నీళ్లు తరలించాలన్నారు. ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులు నిలిచిపోయాయని, వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మెదక్, నర్సాపూర్‌లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోరెంకల మల్లేశం, బాలమణి, జిల్లా కమిటీ సభ్యులు గౌరి, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

# అందరూ భక్తిభావం కలిగి ఉండాలి

రామాయంపేట, ఏప్రిల్ 7: ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. సోమవారం రాయిలాపూర్‌లోని శివాలయం ప్రథమ వార్షికోత్సవానికి హాజరై, పూజలు నిర్వహించారు. శివయ్య సూక్తులను భక్తులకు వినిపించారు.



భక్తులతో మాట్లాడుతున్న మాధవానంద సరస్వతీ స్వామి

### వేంకటేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పాపన్నపేట, ఏప్రిల్ 7: పాపన్నపేటలోని సంస్థానాదీశుల కోట సమీపాన ఉన్న వేంకటేశ్వర ఆలయంలో తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన సోమవారం జరిగింది. ధ్వజస్తంభ దాత గజవాడ రాజేశ్వర్ గుప్తా భక్తులకు అన్నదానం చేశారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి



పాఠశాలను ప్రారంభిస్తున్న సంస్థ చైర్మన్, ఎంఈవో

రామాయంపేట, ఏప్రిల్ 7: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సెహగల్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చైర్మన్ జె.సెహగల్, ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర హాస్టల్‌ను రూ.27లక్షలతో పునర్నిర్మించి, ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, టీచర్లు రమేశ్, ఆశయ్య, నాగలక్ష్మి, గోపాల్, సిద్ధిరాములు, వేదశ్రీ ఉన్నారు.

### ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

రామాయంపేట, ఏప్రిల్ 07: రామాయంపేట మండలం డి.ధర్మారంలోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. సోమవారం గ్రామంలోని పీహెచ్‌సీలో డాక్టర్ హరిప్రియ నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు.

**పెద్దశంకరంపేటలో..**

పెద్దశంకరంపేట,ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ప్రభుత్వ దవాఖాన వైద్యసిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది యాదయ్య, సాయిలు, వెంకటేశం, పౌలు తదితరులున్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదవాలి

**హెటిరో గ్రూప్ మెడికల్ డైరెక్టర్ అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శుభదీప్ సిన్హా**

నర్సాపూర్,ఏప్రిల్7: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని హెటిరో గ్రూప్ మెడికల్ డైరెక్టర్ అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శుభదీప్ సిన్హా విద్యార్థులకు సూచించారు. సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలో గల వైపర్ కళాశాలలో వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోహ్ థెరాపెటిక్స్ ప్రై.లిమిటెడ్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నర్రా ఉపేంద్ర చౌదరి, విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మరియు సెక్రటరీ ఆదిత్య విస్సామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగతా రంగాలతో పోల్చుకుంటే ఫార్మసీ రంగం చాలా తొందరగా అభివృద్ధి చెందుతుందని అందులోను హైదరాబాద్ ఫార్మారంగంలో ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ వాటిపై కూడా దృష్టి సారించి కొత్తకొత్త ఆలోచనలతో ముందుకు వెల్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఎ.రమేశ్, హెచ్‌వోడీలు, కన్వీనర్ డాక్టర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హెటిరో గ్రూప్ మెడికల్ డైరెక్టర్ అండ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శుభదీప్ సిన్హా

### పల్లె దవాఖానలో వైద్య సేవలు ప్రారంభం



నిజాంపేట, ఏప్రిల్ 7: నిజాంపేటలో నిర్మించిన పల్లె దవాఖానలో సోమవారం వైద్యసేవలు ప్రారంభమయ్యాయి. రోగులకు డాక్టర్ సాయి కృష్ణ వైద్య పరీక్షలు చేశారు. ఏఎన్‌ఎం అనురాధ, ఆశవర్కర్ లక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

## అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 7: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని అదనపు ఎస్పీ మహేందర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



నిజాంపేట, ఏప్రిల్ 7: నిజాంపేటకు చెందిన పాక ప్రియాంకకు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైనది. స్థానిక నాయకులు మహేందర్, నసీరోద్దిన్, వెంకటేశ్‌గౌడ్, శ్రీకాంత్ బాధిత కుటుంబానికి చెక్కును సోమవారం అందజేశారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



చేగుంట, ఏప్రిల్ 7: చేగుంటకు చెందిన బక్క శంకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నార్సింగి మండలంలోని భీంరావ్‌పల్లిలో ఇప్పకింది బాలమ్మ మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గ్రామ నాయకులు రూ.3వేల ఆర్థిక సాయం అందించారు.

## చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి



నర్సాపూర్, ఏప్రిల్ 7: ప్రతిఒక్కరూ భారత న్యాయ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నారాయణపూర్ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలు, తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకు సమాన వాటా, బాలకార్మిక వ్యవస్థ, పోక్సో, షీ టీం తదితర చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.శ్రీనివాస్‌గౌడ్, స్వరూపారాణి, ఎ.శ్రీనివాస్, పి.సుధాకర్, రవినాయక్, ఎస్సై జగన్నాథం పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవం



నర్సాపూర్, ఏప్రిల్ 7: జక్కపల్లి సమీపంలోని మోడల్ స్కూల్ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఫర్హానా సర్టిఫికెట్లు అందజేశారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



పెద్దశంకరంపేట, ఏప్రిల్ 7: పెద్దశంకరంపేట శివారులోని బతుకమ్మ కుంట వద్ద ఉపాధి పనులను ఇన్‌చార్జి ఎంపీడీవో విఠల్ సోమవారం పరిశీలించారు. ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు ఉన్నారు.

## కార్యదర్శికి పుస్తకాల అందజేత



నర్సాపూర్, ఏప్రిల్ 7: నర్సాపూర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర-1 స్కూల్‌కు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు కొండ మురళి, మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్‌ను సోమవారం కలిశారు. తన రచనలు క్రూసేడర్, వేదన, సంకల్పం, పర్సివీరెన్స్‌ను అందజేశారు.

## నిజాంపేట ఎస్సైగా రాజేశ్



నిజాంపేట, ఏప్రిల్ 7: నిజాంపేట నూతన ఎస్సైగా రాజేశ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై రాజేశ్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఎస్సైగా పని చేసి బదిలీపై నిజాంపేటకు వచ్చారు. నిజాంపేట ఎస్సైగా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి మెదక్ ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## రోడ్డు ప్రమాదంలో బీఆర్‌ఎస్ నాయకుడి మృతి



వెంకాగౌడ్ (ఫైల్)

నర్సాపూర్, ఏప్రిల్ 7: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మృతి చెందారు. మండలంలోని అహ్మద్‌నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మరాఠి వెంకాగౌడ్ ఈ నెల 5న నర్సాపూర్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి కింద పడి, తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకాగౌడ్ సోమవారం మృతి చెందాడు. వెంకాగౌడ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకాగౌడ్ మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటని, వారి కటుంబ సభ్యులకు అండగా ఉంటామని పలువురు నాయకులు సానుభూతిని తెలిపారు.

## ఆశలకు రూ.18వేల వేతనం అమలుచేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం

మెదక్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): ఆశ కార్యకర్తలకు రూ.18వేల వేతనాన్ని అమలు చేయాలని, కార్మికులుగా గుర్తించి పీఎఫ్ ఈఎస్‌ఐ సౌకర్యాన్ని కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మెదక్‌లోని కేవలం కిషన్ భవనంలో ఆశ వర్కర్స్ యూనియన్ పదమూడో జిల్లా మహాసభ నిర్వహించారు. కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభలో రాణి, పుష్ప, పెంటమ్మ రేణుక, స్వప్న, వసంత, భాగ్యమ్మ, గోపమ్మ, అనసూయ, గంగ, శివలీల, దుర్గ, దివ్య, వెంకట్ లక్ష్మి, అనురాధ పాల్గొన్నారు.

## సభ్యుల వివరాలు అప్‌లోడ్ చేయాలి



మాట్లాడుతున్న సెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి జాన్ కెనడీ

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 7: బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు పొందిన మహిళా సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో అప్‌లోడ్ చేయాలని సెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి జాన్ కెనడీ తెలిపారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్, మండలాల టీపీఎలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వివరాలు అప్‌లోడ్ చేయడంలో వీఓఏలు అలసత్వం చేయకూడదని, ఏమైనా సందేహాలుంటే అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలు, సీసీలు తదితరులున్నారు.

## నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న జిల్లా కార్యదర్శి ఆసిఫ్

మనోహరాబాద్, ఏప్రిల్ 7: పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పిలుపునిచ్చారు. సోమవారం మనోహరాబాద్ పంచాయతీ కార్యాలయంలో సమ్మె నోటీస్‌ను అందజేశారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం, కార్మికులు అనేక సమ్మెలు, పోరాటాలు చేసినా తమను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కార్మికులు అంజయ్య, శోభ, బాలమణి, నవనీత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మనోహరాబాద్, ఏప్రిల్ 7: మహిళా సంఘాల నుంచి వస్తున్న రుణాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ డీఆర్డీవో సరస్వతి అన్నారు. శ్రీనిధి, మహిళా సంఘం ఆధ్వర్యంలో సభ్యురాలు స్వప్న ఏర్పాటు చేసిన కిరాణా దుకాణాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, సీసీలు, గ్రామ సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నర్సాపూర్, ఏప్రిల్ 7: మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్‌లోని చైతన్యపురి కాలనీలో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. మల్లెపూల వెంకటేశ్(45) ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. కొన్నేండ్లుగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈ నెల 6న రాత్రి మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో సోమవారం ఉదయం తన బెడ్ రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

### ఫిట్స్‌తో వ్యక్తి మృతి

ఫిట్స్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రుస్తుంపేట్‌లో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. కర్రె అనిల్ (26) కొన్ని రోజుల నుంచి ఫిట్స్‌తో బాధపడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 5న ఉదయం కూలి పనులకు వెళ్లి, వస్తానని ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతకగా ఆదివారం గ్రామ శివారులోని పంట పొలాల మధ్యలో పడి మృతి చెందాడు. ఫిట్స్ రావడంతోనే అక్కడ పడి మృతి చెందాడని మృతుడి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## రైల్ ఢీకొని యువకుడు మృతి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 7: మండలంలోని కామారం రైల్వే గేట్ 226 వద్ద రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి సోమవారం రైలు ఢీకొని మృతి చెందాడని కామారెడ్డి రైల్వే పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ హనుమాండ్లుగౌడ్ తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుంచారు. మృతుడి వద్ద ఎలాంటి వివరాలు లభించలేదు. ఎవరైనా తెలిసిన వారుంటే కామారెడ్డి రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి



సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

కొల్చారం, ఏప్రిల్ 7: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్ఐ మహ్మద్ గౌస్ అన్నారు. మండలంలోని పైతర గ్రామంలో సోమవారం పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువకులు ఆన్‌లైన్ గేమ్‌లు, బెట్టింగు ఆప్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఐపీఎల్ జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగులకు పాల్పడవద్దని సూచించారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజాంపేట, ఏప్రిల్ 7: వెంకటాపూర్(కె)లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు సోమవారం ప్రారంభించారు. నార్లపూర్ హైదర్ చెరువు నుంచి కల్వకుంట నారాయణ చెరువులోకి నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కల్వకుంట రైతులు బాల్‌రెడ్డి, తదితరులు ఎమ్మెల్యేకు వినతిప్రతం అందజేశారు.